# నాడు సాయం పొందాడు నేడు సాయం చేసేందుకు ముందుకు వచ్చాడు

**- నలుగురిని చదివించేందుకు ముందుకు వచ్చిన విదేశీ విద్య పథకం లబ్దిదారుడు సాత్విక్**
**- విదేశీ విద్యపై ఆసక్తి ఉన్న పేదలకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చిన సాత్విక్**





**అమరావతి, జులై 23,**
ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పేదల అభ్యున్నతికి ఉపయోగపడాలి. అప్పుడే ఆ పథకాలకు సార్ధకత చేకూరుతుంది. 2014–19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది. ఇప్పుడు ఆ పథకాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నాడు ఆర్థిక సాయం పొందిన చేతులు.. ఇప్పుడు పేదలకు సాయం చేయడానికి ముందుకు వస్తున్నాయి. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును యువ వ్యాపారవేత్త సాత్విక్ మురారి కలిశారు. 2016 సంవత్సరంలో విదేశీ విద్యా పథకం కింద ఐర్లాండులో చదువుకోవడానికి నాటి టీడీపీ ప్రభుత్వం సహకరించిందని ముఖ్యమంత్రికి సాత్విక్ వివరించారు. ప్రభుత్వం అందించిన సాయంతో బిజినెస్ మేనేజ్మెంట్లో ఐర్లాండులో ఎంఎస్ విద్యను అభ్యసించానని చెప్పారు. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం చేసిన తాను.. ఇప్పుడు ఐర్లాండులో వ్యాపారాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. నాడు ప్రభుత్వం నుంచి సాయం పొందిన తాను.. ఇప్పుడు విదేశాల్లో చదవాలని ఆసక్తి చూపించే పేద విద్యార్థులకు సాయం చేయాలనే ఉద్దేశంతో ఉన్నట్టు సాత్విక్ చెప్పారు. ఈ మేరకు మెరిట్ కలిగిన పేద విద్యార్థులను ఎంపిక చేసి విదేశాల్లో వారికి చేయూతనిచ్చేలా స్కాలర్ షిప్ పేరుతో ఆర్థిక సాయం అందివ్వనున్నట్టు చెప్పారు. ఈ మేరకు తాము నలుగురు పేదలకు విదేశాల్లో చదువుకునేందుకు స్కాలర్ షిప్ అంది ంచేందుకు ముందుకు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సాత్విక్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. తిరిగి సమాజానికి కొంత ఇవ్వాలి అనే ఆలోచన వచ్చిన యువకుడిని ప్రశంసించారు. సీఎంను కలిసిన వారిలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు స్వామిదాస్ ఉన్నారు.

# వరదలో చిక్కుకున్న వ్యక్తి. కాపాడిన పోలీసులు

**- తహసీల్దార్, రామ్మోహన్,సి ఐ ముత్యం రమేష్ ఆధ్వర్యంలో.**



**బెజ్జుర్:జులై 23,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల కేంద్రంలోని వాగులో అవతలి వైపు ఉన్న స్మశాన వాటికలో చిక్కుకున్న మతిస్థిమితం లేని వ్యక్తిని గ్రామస్తుల సహాయంతో పోలీసులు కాపాడినారు. మండల కేంద్రం లో మతిస్థిమితం కోల్పోయిన ఒక వ్యక్తి గత ఆరు నెలల నుండి స్మశాన వాటిక పరిసరాల్లో తిరుగుతూ ఉంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం కురిసిన భారీ వర్షాలకు అక్కడి వాగుకు భారీగా వరద నీరు చేరడంతో అతడు అక్కడే ఉండి పోయాడు. పరిస్థితిని గమనించిన కౌటాల సిఐ ముత్యం రమేష్, ఎమ్మార్వో మోహన్ రావు, బెజ్జూర్ ఎస్సై సార్తజ్ పాషా లు అక్కడి గ్రామస్తులు మరియు పోలీసుల సహాయంతో అతన్ని కాపాడారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ పోలీస్ సిబ్బందిని, గ్రామస్తులను అభినందించారు

# వడియారం అపోలో ట్యూబ్స్ దగ్గర జెండా ఆవిష్కరణ చేసిన ఎ పి ఎల్ అపోలో ప్రధాన కార్యదర్శి కుల్ల నరసింహులు,

**- కార్మిక సంక్షేమమే బిఎంఎస్ లక్ష్యం**






**చేగుంట జులై 23 మెదక్ టుడే న్యూస్** బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేగుంట మండలం వడియారంలో ఉన్న ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ పరిశ్రమంలో బి ఎం ఎస్ జెండావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ బీఎంస్ స్థాపించి 70 సంవత్సరాల లో అడుగుపెట్టిందని హర్షం వ్యక్తం చేశారు దేశంలో కార్మిక సంఘాల్లో మొదటి స్థానం గుర్తింపు పొంది దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత కార్మికులకు భారతీయ మజ్దూర్ సంఘ్ ద్వారానే పూర్తిస్థాయి సేవలను అందిస్తున్నామని కొన్ని కార్మిక సంఘాల పేరుతో సొంత స్వలాబాల కోసం పాకులాడుతు తప్ప కార్మికులకు చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు. జిల్లాలో అసంఘటిత కార్మికులకు పూర్తి సేవలు అందించాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శుల కు సూచించారు. తెలంగాణ కార్మికులకు కనీస వేతనాలు సవరించకుండ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం కార్మిక రంగం కు సంబంధించిన మెత్తం 62 జీవోలను వెంటనే సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దం నాటి కనీస వేతనాలతో కార్మికులు దుర్భర పరిస్థితిలో ఎదుర్కుంటూ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి వెన్నెముకైన కార్మికుల సంక్షేమాన్ని ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విశ్వరించిరని విమర్శించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సం.రాలు అవుతున్నా కార్మిక చట్టాలు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదు. కనీస వేతనలు. ఈయస్ఐ. ఈపిఎఫ్ గ్రాడుట్టి చట్టాలూ కార్మికులకు అందాని ద్రాక్ష ల మిగిలాయని ఆవేదన వక్యం చేశారు భారతీయ మజ్దూరీర్ సంఘ్ కార్మిక సంక్షేమం దెయ్యంగా కార్మిక హక్కుల కోసం నిరంతరం ప్రభుత్వాల పై పోరాటలు ఆగవని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్,మెదక్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి,మరియు ఎ పి ఎల్ అపోలో ప్రధాన కార్యదర్శి కుల్ల నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ,మరియు బాడీ కార్యవర్గం రాజ్ కుమార్, నవీన్ యాదవ్, శ్రీనివాస్, చవాన్ సురేష్, సునీల్ పాస్వాన్, పెద్ద కృష్ణ, కుమార్ మరియు కార్మికులు పాల్గొనడం జరిగింది.

# బిజెపి వర్ధన్నపేట మండల స్థానిక ఎన్నికల కార్యశాల



**వర్ధన్నపేట ప్రతినిధి: జులై 23,**
వరంగల్ జిల్లా.వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు . కొండేటి అనిత అధ్యక్షతన స్థానిక ఎన్నికల కార్యశాల నిర్వహి ంచడం జరిగింది .ఈకార్యక్రమానిక ి.ముఖ్య అతిథిగా బైరి మురళీకృష్ణ , అబ్జర్వర్ గోకే వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధించే దిశగా బూతు స్థాయి నుండి ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని, స్థానిక ఎన్నికలలో ఏ స్థాయిలో ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ వచ్చిన ఆ రిజర్వేషన్ కి అభ్యర్థిని ఎంపిక చేసుకునే విధంగా అభ్యర్థులను నిర్ణయించుకోవాలని ఇంకా బూత్ స్థాయి కమిటీలలో చేర్పులు మార్పులు ఏమైనా చేయవలసిన అవసరం ఉంటే వాటిని వెంటనే సరి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి, స్థానిక ఎన్నికల మండల కో కన్వీనర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నైసర్ రాము, మండల ప్రధాన కార్యదర్శి సింధం శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగులగాని లక్ష్మి , ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నక్క రవి, జిల్లా నాయకులు మండల నాయకులు, బూత్ కమిటీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష రైతన్నకు శ్రీరామరక్ష అని

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.**





**మెదక్.. హావేలీ ఘనపూర్ మండలం జులై 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** బుధవారం హావేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి రైతు వేదికలో లారస్ ల్యాబ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇక్రిసాట్ సంయుక్తంగా కలిసి రైతులు వ్యవసాయ సంక్షేమం కోసం భూ పరీక్ష వాహనం ద్వారా రైతుల ముంగిట్లోకి భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను నేల ఆరోగ్య కార్డు రూపంలో అందించడం మరియు పంటలకు సరైన మోతాదులో రసాయన ఎరువుల వినియోగం ద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించడం తద్వారా అధిక దిగుబడులు సాధించుకుంటూ నేల సంరక్షణ దోహదం చేయడం పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసార పరీక్ష రైతన్నకు రక్ష అని అన్నారు. ఈ వాహనం ద్వారా రైతు పొలం నుండి సేకరించిన మట్టి నమూనాలను ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించి రైతులకు నేల ఆరోగ్య కార్డును అందజేయడం జరుగుతుందన్నారు .భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, మీ పొలానికి ఏ రకాల ఎరువులు అవసరమో తెలుసుకోవచ్చు మరియు తదనుగుణంగా పంటలను సాగు చేసుకోవచ్చు. అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం హవేలీఘన్పూర్ మండలం కుచాన్పల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు ఇక్రిసాట్ వారి ద్వారా భూసార పరీక్షలు నిర్వహణ అనే అంశంపై క్షుణ్ణంగా విద్యార్థులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులతో పరీక్షించారు.అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్ ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ పుష్పాజిత్ చౌదరి , విజయ రంగనాథ్ , ఏడిఏ విజయ నిర్మల, మండల ఎం ఈ ఓ మదన్ మోహన్ ఎం ఏ ఓ బాల్ రెడ్డి మరియు ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఏ ఈ ఓ భార్గవ్ గౌడ్ రైతులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# పెంకుటిల్లు రేకులిల్లుండి కూలిపోయే స్టేజిలో ఉన్న వారికి పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి మెదక్ పట్టణ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు మామిళ్ళ ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు




**మెదక్ జులై 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లలో మెదక్ పట్టణంలో కేవలం 20 శాతం ఇల్లు మాత్రమే నిర్మాణంలో ఉన్నాయి మిగతా 80% ఇండ్లు నిర్మించుకోవడం లేదు వాటి స్థానములో కూలిపోయే స్టేజిలో ఉన్న పెంకుటిండ్లు రేకుల ఇండ్లు నిర్మించుకుంటామనే వారికి అవకాశం కల్పించమని జిల్లా జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నాము కూలిపోయే స్టేజ్లో పెంకు టిల్లు రేకుల ఇండ్లు ఉన్నప్పటికీ వారికి ఇల్లు ఉంది అని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకుండా కేవలం ఇల్లు లేకుండా ఖాళీ స్థలం ఉన్న వారికి ఇవ్వడం వల్ల పెంకుటిల్లు రేకుల ఇల్లు వారు నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇంటి జాగా లేనివారికి డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేసి అదే విధంగా పెంకుటిల్లు రేకుల ఇల్లు ఉన్నవారు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నాం లిఇల్లు లేని స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన తెలిపారు

# ఘనంగా ఫలహారం బండి రథోత్సవం

**- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**
**- ప్రజల శ్రేయస్సు,రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఆకాంక్ష.**





**చేగుంట,జూలై 23 మెదక్ టుడే న్యూస్**
చేగుంట పట్టణ కేంద్రంలోని మంగళవారం రాత్రి శ్రీ మహంకాళి అమ్మవారి జాతర నాలుగవ రోజు సందర్భంగా ఫలహారం బండి రథోత్సవం చేగుంట సంద్రుగు బ్రదర్స్ అయినటువంటి సతీష్ హరీష్ రాజు శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన రతోత్సవ కార్యక్రమాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగినాయి. ఈ రథోత్సవ వేడుకలకు జనాలు అధిక సంఖ్య లో తరలివచ్చినారు. ఇట్టి ఫలహారం బండి రథోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ఘనుల కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు మొదటగా శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనంతరం సంద్రుగు బ్రదర్స్ ఏర్పాటు చేసిన ఫలహారం బండి రథోత్సవానికి హాజరైనారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చేగుంట ప్రాంతానికి ముత్యం రెడ్డి చేసిన సేవలు ఎన్నో ఉన్నాయి. ముత్యం రెడ్డి శాసనసభ్యులు అయిన తర్వాత ముత్యం రెడ్డి శాసనసభ్యులు అయిన తర్వాతనే చేగుంట మండలానికి ఇంటర్మీడియట్ కాలేజీ, మోడల్ హై స్కూల్, మార్కెట్ యార్డ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏకైక ఎస్ టి రెసిడెన్సియల్ 12 కోట్ల తోటి నిర్మాణం చేపట్టినారు. కానీ పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం అని అన్నారు. చేగుంట మండల ప్రజల 30 సంవత్సరాల ఆకాంక్ష డిగ్రీ కాలేజీ అని అన్నారు. కానీ ఈ ప్రాంతం హై వే పైన ఉన్నది. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్నది ఈ హైవే. అయినా కూడా అభివృద్ధి నోచుకోలేదు డిగ్రీ చదవాలి అంటే మెదక్ పోవాలి విద్యార్థులు అని అన్నారు. ఇక్కడ గల్లీలల్ల సీసీ రోడ్ లు కావాలి అని కోరారు గడ్డం వివేక్ ను కోరారు. ఈ సందర్భంగా గడ్డం వివేక్ మాట్లాడుతూ మీ అందరి తోటి బోనాల పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. చేగుంట ప్రాంతానికి ముత్యం రెడ్డి ఎంతో చేశారు వారితో పాటు నేను అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అని అన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది రేవంత్ రెడ్డి మీ అందరికీ మొన్న ఎలక్షన్ ఏదైతే మాట ఇచ్చినారో, ప్రజల ప్రభుత్వం ఉంటుంది. ప్రజల కోసం సేవ చేస్తాం వారి ఏదైతే మాట ఇచ్చినారు దాని ప్రకారమే మనందరికీ కూడా మొన్న ఇందిరమ్మ ఇల్లులు, దుబ్బాక నియోజకవర్గం లో 3500 ల ఇండ్లు శాంక్షన్ అయినాయి. అందరు కూడా తొందరగా ప్రారంభం చేసుకోవాలి అని అన్నారు. అలాగే ఇంకో 3500 ఇండ్లు త్వరలోనే రాబోతున్నాయి. మీ అందరికీ కోసం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి. అలాగే ఇందిరమ్మ ఇండ్లతో పాటు వారందరికీ కూడా 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల ఫ్రీట్రీట్మెంట్, మహిళలకు ఫ్రీ బస్సు, గ్యాస్ కూడా 500 రూపాయలలో ఇవ్వడం జరుగుతుంది. తొమ్మిది వేల కోట్ల రూపాయల తోటి సన్నబియ్యం అందరికీ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. దీంతోపాటు రుణమాఫీ 83 వేల కోట్ల తోటి చేయడం జరిగింది. అన్ని ప్రాంతాలలో మంచి విద్య వైద్యము చౌక ధరలో అందించాలని రాష్ట్రప్రభుత్వం కంకణం కట్టుకుంది అని అన్నారు. ఈ ప్రాంతానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూలు తీసుకువస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల కో ఆర్డినేటర్ మల్లారెడ్డి, వెంగళరావు, భాస్కర్, కురుమ లక్ష్మి, ఉసికె శ్రీనివాస్, పంతులు రాఘవ, మసాయి పేట శ్రీనివాస్,వివిధసంఘాల అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అవసరం మేరకే ఎరువులను తీసుకోవాలి



**మెదక్ జిల్లా, చిన్న శంకరంపేట. జూలై 22 (మెదక్ టుడే):** జిల్లాలో రైతులందరికీ సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం మండల పరిధి గవలపల్లిలోని రామలింగేశ్వర ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి గోదాం లో ఉన్న నిల్వలను పరిశీలించారు. ఎరువులు నిలువలను ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డులో రాయాలని దుకాణ యజమానికి సూచించారు. జిల్లాలో యూరియా కొరత లేదని రైతులెవరు ఆందోళన చెందవద్దన్నారు. ఆయన వెంట ఏవో లక్ష్మీ ప్రవీణ్, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, తదితరులు ఉన్నారు.

